

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com



## నిజామాబాద్ కామారెడ్డి

శుక్రవారం 19 సెప్టెంబర్ 2025 7 పేజీలు


### ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని

# ఏకాగ్రతతో ముందుకు సాగాలి

### - విద్యార్థులకు కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఉద్బోధ

### - చింతకుంటలో పాఠశాలలు, అంగన్వాడి కేంద్రం తనిఖీ

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

విద్యార్థి దశ ఎంతో కీలకమైనదని, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ఏకాగ్రతతో ముందుకు సాగితే ఉజ్వల భవిష్యత్తు సొంతమవుతుందని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఉద్బోధించారు. గురువారం ఆయన మోస్రా మండలం చింతకుంట గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రైమరీ స్కూల్, అంగన్వాడి సెంటర్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదవ తరగతి క్లాస్ రూమ్ ను సందర్శించి విద్యార్థిని, విద్యార్థులతో భేటీ అయ్యారు. వారిని పలు ప్రశ్నలు వేసి, బోధనా సామర్థ్యాన్ని అంచనా వేశారు. విద్యార్థుల సందేహాలను కలెక్టర్ ఎంతో ఓపికగా నివృత్తి చేస్తూ, అంకిత భావం, పట్టుదల, క్రమశిక్షణతో కృషి చేస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మార్గనిర్దేశం చేశారు. జిల్లా పాలనాధికారిగా తన ప్రస్థానం గురించి తెలియజేస్తూ, విద్యార్థుల్లో స్ఫూర్తిని పెంపొందించారు. ఉన్నత స్థానాలకు చేరితే విస్తృత స్థాయిలో ప్రజలకు, సమాజానికి సేవ చేసే అవకాశం, అదృష్టం లభిస్తుందని, తద్వారా వ్యక్తిగతంగా మంచి భవిష్యత్తు, గౌరవం దక్కడంతో పాటు (మిగతా 2లో)





# తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం

### - ప్రతిరోజు పాలు గుడ్లు తీసుకోవాలి

### - అంగన్వాడి చిన్నారులు పూలతో కలెక్టర్‌కు స్వాగతం

### - ఈ నెల 17 నుండి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య, లింగంపేట్**

తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం ఆయన లింగంపేట్ మండలంలోని పోతాయిపల్లి గ్రామాన్ని సందర్శించడంతో అంగన్వాడి చిన్నారులు పూలతో కలెక్టర్‌కు స్వాగతం పలికారు. అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన పోషక్ అభియాన్ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు చిన్నారుల తల్లి,దండ్రులకు,బాలింతలకు, గర్భిణీలకు, కౌమార బాలికలకు, పౌష్టికాహారం విలువలు (మిగతా 2లో)






## పోలీస్ అధికారులతో నెలవారి సమీక్ష సమావేశం నిర్వహించిన

# పోలీస్ కమిషనర్

### - సాధ్యమైనంత త్వరగా పెండింగ్ కేసులు క్లియర్ చేయాలని ఆదేశాలు.

### - పోక్సో,గ్రేవ్ కేసులలో త్వరితగతిన ఇన్వేస్టిగేషన్ పూర్తి చేయాలి.

2లో

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



## ప్రమాదకరస్థాయిలో ప్రవహిస్తున్న చెరువులు కుంటల వద్దకు

# ఎవరు వెళ్లకూడదు

### - జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



జిల్లాలో కురిసిన అధిక వర్షాల వలన జిల్లాలోని అన్ని నీటి వనరులు పూర్తిస్థాయిలో నిండి ఉన్నాయని ఈత కొట్టడానికి, చేపలు పెట్టడానికి నీటి వనరుల వద్దకు వెళ్లారాధని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ జిల్లా ప్రజలకు సూచించారు. అనుకోని ప్రమాదం జరిగితే ఆయా కుటుంబాలు చాలా ఇబ్బందులకు గురవుతాయని జిల్లాలో అన్ని నీటి వనరులు పూర్తిస్థాయిలో నిండి ఉన్నాయని, వాగులు, ఒర్రెలు ప్రమాదకరంగా ప్రవహిస్తున్నాయని స్నానం చేయడానికి, చాపలు పట్టడానికి చెరువులు, వాగుల వద్దకు వెళ్లరాదని అన్నారు. ఏ మాత్రం చిన్న వర్షం కురిసిన లో లెవెల్ కల్వర్టులు బ్రిడ్జిలపై నుండి వర్షం నీరు ప్రవహిస్తుంది కాబట్టి వర్షం పడిన సమయంలో ప్రజలు ప్రయాణాలు చేయరాదని అధికారుల సూచనలు పాటించాలని అన్నారు. అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలు ప్రమాదకరమైన నీటి వనరులు (మిగతా 2లో)

## ప్రపంచ దేశాలు

# మోదీ నాయకత్వాన్ని కోరుకుంటున్నాయి

### - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ జన్మదినం సందర్భంగా సేవా పక్షంలో భాగంగా బిజెపి శ్రేణులు నిర్వహించిన స్వచ్ భారత్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొనడం జరిగింది. దేవి రోడ్ చౌరస్తా నుండి పాత గంజ్ కమాన్ వరకు ఎమ్మెల్యే గారు స్వయంగా రోడ్లను శుభ్రం చేసి, చెత్తను ట్రాక్టర్లో ఎత్తడం జరిగింది. అనంతరం మహిళమోర్చ ఆధ్వర్యంలో అక్షరధామ్ పాఠశాలలో నిర్వహించిన చిత్రాలేఖనం, వ్యాసరచన పోటిల్లో పాల్గొన్ని ప్రతిభను కనపర్చిన విద్యార్థులకు బహుమతులు అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు భారతదేశన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపిస్తు ముఖ్యంగా ఆర్థిక, సాంకేతిక, రక్షణ రంగాలలో ప్రపంచ దేశాలలో విశ్వగురువుగా నిలబెట్టలనే సంకల్పంతో మోదీగారు అహర్నిశలు(మిగతా 2లో)



# ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ఏకాగ్రతతో ముందుకు సాగాలి

**(మొదటి పేజి తరువాయి)**

ఎంతగానో సంతృప్తి దక్కుతుందని సూచించారు. చదువులో ఎలా రాణించాలి, పరీక్షల్లో విజయం ఎలా సాధించాలి, లక్ష్యానికి అనుగుణంగా సిలబస్ ను ఏవిధంగా సకాలంలో పూర్తి చేసుకోవాలి, జీవితంలో ఉన్నతంగా స్థిరపడేందుకు, తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చేందుకు కార్యాచరణ ప్రణాళికను ఎలా సిద్ధం చేసుకోవాలి తదితర అంశాలను విద్యార్థులకు కలెక్టర్ సవివరంగా వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపర్చడంతో పాటు, నిష్ణాతులైన ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్నారని, ఎలాంటి సందేహాలు ఉన్నా నిస్సంకోచంగా ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని హితవు పలికారు. విద్యార్థి దశలో కష్టపడితే, మిగితా జీవితమంతా తమ కుటుంబంతో కలిసి హాయిగా గడపవచ్చని విద్యార్థులకు ప్రేరణ కల్పించారు. ప్రభుత్వం కేటాయించిన ఉచిత పాఠ్య పుస్తకాలు పంపిణీ అయ్యాయా, ఏకరూప దుస్తులను అందిచారా అని ఆరా తీశారు. అంతకుముందు కలెక్టర్ పాఠశాలలు, అంగన్వాడి కేంద్రంలో మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అన్నది గమనించి, విద్యార్థుల కోసం వండిన ఆహార పదార్థాల నాణ్యతను స్వయంగా పరిశీలించారు. డైట్ ప్లాన్ ను తూచ తప్పకుండా పాటించాలని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మధుసూదన్ ను ఆదేశించారు. పాఠశాల నిర్వహణను చక్కదిద్దాలని, ఉత్తమ ఫలితాలు సాధించేలా నాణ్యతతో కూడిన విద్యను బోధించాలని, విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. కాగా, ప్రైమరీ పాఠశాలలో బాలుర కోసం వెంటనే టాయిలెట్ నిర్మాణం చేపట్టేందుకు ప్రతిపాదనలు పంపాలని ఎంపీడీఓ శ్రీనివాస్ ను ఆదేశించారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

# పోలీస్ అధికారులతో నెలవారి సమీక్ష సమావేశం నిర్వహించిన పోలీస్ కమిషనర్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నిజామాబాద్, ఆర్మూర్,బోధన్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ అధికారులతో నెలవారి సమీక్ష సమావేశం పోలీస్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ హాల్ లో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య,ఐ.పి యస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఈ దిగువ విషయాలు క్షుణ్ణంగా చర్చించడం జరిగింది. వినాయక చవితి , మిలాద్–ఉన్–నభీ పండుగలను శాంతియుతంగా నిర్వహించిన సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఉత్తమ విధినిర్వాహనలు నిర్వహించిన సిబ్బందికి "ప్రశంసా పత్రములను " అందజేశారు. రాబోయే దేవినవరాత్రి ఉత్సవాలు , దీపావళి పండుగలను ప్రజలందరూ శాంతియుతంగా నిర్వహించేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. నిజామాబాద్, ఆర్మూర్ , బోధన్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ అధికారులతో నిర్వహిం చిన నెలవారి నేర సమీక్షసమావేశంలో పెండింగ్ కేసులు లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్లో ఉన్న ( అండర్ ఇన్వేస్టిగేషన్) కేసులలో గ్రేవ్,నాన్ గ్రేవ్ కేసుల గురించి అడిగి,గ్రేవ్ మరియు నాన్ గేవ్కేసులలో ఇన్వేస్టిగేషన్ చేసేటప్పుడు ప్రతీకేసులలో క్వాలిటీ ఇన్వేస్టిగేషన్తో పూర్తి పారదర్శకంగా చేయాలి అన్నారు.కేసు నమోదు నుండి చార్జీషీటు వరకు ప్రతివిషయాన్ని కూలంకుశంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలి అని అన్నారు. పోక్సో మరియు గ్రేవ్ కేసులలో త్వరితగతిన ఇన్వేస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జీషీటు దాఖలు చేయాలి అన్నారు. ప్రతీ అధికారికి సి.సి.టి.ఎన్.ఎస్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలి అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు గంజాయి,ఇతర మాదకద్రవ్యాల అక్రమరవాణ క్రయవిక్రయాల పైన, జూదం,పి.డి.యస్.రైస్ అక్రమ రవాణలాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.రిపిటెడుగా ఇలాంటి నేరాలకు పాల్పడేవారి పై %ాణ% యాక్టు కోసం పంపాలని ఆదేశాలు జరిచేశారు.ఈ సందర్భంగా అదనపు డి.సి.పి (అడ్మిన్) బస్వారెడ్డి, నిజామాబాద్, ఆర్మూర్,బోధన్ ఎ.సి.పి లు శ్రీ రాజా వెంకట్ రెడ్డి, జె.వెంకట్ రెడ్డి శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం , సి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ సతీష్,సి.ఐలు,ఎస్.ఐ లు తదితరులు పాల్గొన్నారు.




# పరిశోధనలో కృత్రిమ మేధ వినియోగం అనివార్యం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వాణిజ్యశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో గురువారం 'ఆప్ స్కిలింగ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ స్టూడెంట్స్ ఫర్ టుమారో కెరియర్ ' అను అంశంపై ఒకరోజు కార్యాశాలను నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. విజయ్ కుమార్ మాట్లాడుతూ ఇప్పటి డిజిటల్ యుగంలో కృత్రిమ మేధ అన్నది ప్రతి రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తుందని, ముఖ్యంగా వాణిజ్య మరియు మేనేజ్మెంట్ చదువుతున్న విద్యార్థులకు కృత్రిమ మేధ ఒక శక్తివంతమైన సాధనం అని, భవిష్యత్తులో ఉద్యోగాలు పొందాలంటే సాంప్రదాయక విద్య కాకుండా కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని అలవర్చుకోవాలని, ఇలాంటి కార్యాశాలలు భవిష్యత్తు దిశలో మార్గదర్శకాలు అవుతాయని అన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కే. కిష్టయ్య మాట్లాడుతూ కృత్రిమ మేధ ఆధారిత టూల్స్ ని ఉపయోగించడం వల్ల ఒక కంపెనీ సమయం, వ్యయం రెండిటిని ఆదా చేసుకోవచ్చని, కావున విద్యార్థులు ఇప్పటి నుండే వీటికి సంబంధించిన నైపుణ్యాలు అలవర్చుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ గా డాక్టర్. మల్లికార్జునరావు జనరేటు కృత్రిమ మేధా పై సవివరంగా ఉపన్యాసం అందించారు. జనరేటు కృత్రిమ మేధా అనేది కేవలం టెక్నాలజీ కాదని, ఇది భవిష్యత్తు బిజినెస్ మోడల్స్ కు ఒక కొత్త శక్తి అని, కంటెంట్ క్రియేషన్, డేటా అనాలసిస్, మార్కెట్ రీసెర్చ్, డెసిషన్ మేకింగ్ వంటి అనేక విభాగాలు ఉపయోగపడుతుందన్నారు. వాణిజ్య శాస్త్ర విభాగం అధిపతి అంకం జయప్రకాష్ ప్రారంభ ఉపన్యాసం చేశారు. తదానంతరం ముఖ్య అతిథి డాక్టర్ మల్లికార్జున్ రావు గారికి శాలువా, మెమొంటోతో ఘనంగా సత్కరించారు. కార్యశాల కన్వీనర్ గా ఎస్ కవిత వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వార్షిక సమన్వయకర్త డాక్టర్ విశ్వప్రసాద్,అదనపు పరీక్షల నియంత్రణ అధికారి ఎన్. రాములు, సహచార్యులు డాక్టర్ జి.శ్రీనివాసరావు, అధ్యాపకులు ఏం విజయ్ కుమార్, తబస్సు కార్తీక్, మీరాబాయి తదితరులు పాల్గొన్నారు.



# స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ హెల్త్ క్యాంప్

**సూర్య రాజంపేట**

రాజంపేట మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ లో భాగంగా గురువారము ప్రత్యేక మహిళల కోసం వైద్య శిబిరం ఏర్పాట్లు చేసినట్లు పీహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ విజయ మహాలక్ష్మి తెలిపారు.స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ ప్రోగ్రాం మహిళల కోసం ప్రత్యేకంగా నిర్వహించినట్లు తెలిపారు స్పెషలిస్ట్ డాక్టర్ త్రిలోక్య, గైనేకలోజిస్ట్ ఈ కార్యక్రమానికి హాజరై వైద్యం అందించడం జరిగింది. ఈ సందర్భంగా 74 మహిళకు హైపర్ టెన్షన్, ఆంటీనేటల్ చెకప్, ఎనీ మియా చేకప్ చేసి రక్త పరీక్షలు, షుగర్, హైపర్ టెన్షన్, దయాభేటీస్, హెచ్ బి, పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ డా. పద్మశ్రీ, సూపర్వైజర్ మొహమ్మద్ మంజూర్, గంగామణి, స్టాఫ్ నర్స్ ఇందిరా, ఫార్మసిస్ట్ పద్మ, ల్యాబ్ టెక్నీషియన్ సంతోష్, డి యి ఓ. మల్లికార్జున్, ఏఎన్ఎం జ్యోతి, చంద్రకళ, కవిత, చందబి, రజిత, శ్రీలత, నాగలక్ష్మి, మంజులా ఆశాస్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య మాక్లూర్**

మండలంలోని కొత్తపల్లి హైస్కూల్లో 2000–2001 టెన్త్ బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.24 సంవత్సరాల తర్వాత కలుసుకున్న స్నేహితులు చదువుకున్న రోజులను గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో జంగిలి ముత్యం ఒడ్డేన్న, కిషన్,గంగాధర్, నరేందర్, రత్నాకర్,తదితరులు పాల్గొన్నారు.



# తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం

**(మొదటి పేజి తరువాయి)**

తెలిసేలా పోషణ్ అభియాన్ కార్యక్రమం నిర్వహించడం పై ఐసిడిఎస్ అధికారులను అభినందించారు.ఆహారంలో ఉప్పు,నూనె, చక్కెరలు తగ్గించి పౌష్టిక ఆహారం తీసుకోవాలన్నారు.పాలు,గుడ్లు,ఆకుకూరలు తీసుకోవడం వలన ఎన్నో ఉపయోగాలు ఉంటాయని వారికి వివరించారు.అంగన్వాడికి అవసరమైన కూరగాయలు ఆకుకూరలు పండించేందుకు చర్యలు తీసుకోవాలని సంక్షేమ అధికారి ప్రమీలకు సూచించారు.ఇంకా పెయింటింగ్ వేయని అంగన్వాడి భవనాలకు త్వరగా పెయింటింగ్ వేసేలా చర్యలు చేపట్టాలన్నారు. అంగన్వాడి చిన్నారులు తింటున్న ఆహారాన్ని పరిశీలించి చిన్నారులతో ముచ్చటించారు.అంగన్వాడి కేంద్రంలో స్టోర్ రూమ్ ను వంటగదిని పరిశీలించారు.శారీరక మానసిక ఎదుగుదలకు ప్రతి ఒక్కరు కచ్చితంగా పౌష్టికాహారం తీసుకోవాలని తెలిపారు.కౌమార బాలికలు ఐరన్ టాబ్లెట్ వేసుకోవడంతో ఎనిమియా వ్యాధి బారిన పడకుండా రక్షించుకోగలుగుతారని అన్నారు.అనంతరం పోతాయిపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్లో నిర్వహించిన స్వచ్ఛత హై సేవ–2025 జిల్లాలోఉన్న అన్ని గ్రామాల ప్రజల భాగస్వామ్యంతో గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా శ్రమదానం నిర్వహించి ఇతర స్వచ్ఛత కార్యక్రమం తెలియజేయాలన్నారు.ప్రభుత్వ కార్యాలను సంస్థలు,శుభ్రపరచడం పారిశుద్ధ్య, కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించడం,ప్లాస్టిక్ వ్యర్థాలతో ఆకర్షణీయ వస్తువులు తయారు చేయడం, ఇలాంటి వస్తువులను ప్రణాళిక బద్ధంగా నిర్ణీత షెడ్యూల్ ప్రకారం ఈ నెల 17వ తేదీ నుండి అక్టోబర్ 2 వ తేదీ వరకు గ్రామంలో నిర్వహించాలని అధికారుల ఆదేశించారు. చిన్ననాటి నుండి స్వచ్ఛత పర్యావరణ పరిరక్షణకు పై అవగాహన పెంచుకొని పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు.స్వచ్ఛతపై విద్యార్థులచే మానవహారం ఏర్పటు చేసి స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి,డిఆర్డిఓ సురేందర్,జిల్లా సంక్షేమ అధికారి ప్రమీల, జిల్లా బాలల సంరక్షణ అధికారి స్రవంతి,ఎంపీడీవో నరేష్,తహసిల్దార్ సురేష్, ఎల్లారెడ్డి ఇన్చార్జి సిడిపిఓ స్వరూప రాణి, ఏసిడిపిఓ ప్రసన్న,ఎంపి ఓమలహరి, సూపర్వైజర్ లత, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రపంచ దేశాలు మోదీ నాయకత్వాన్ని కోరుకుంటున్నాయి

**(మొదటి పేజి తరువాయి)**

శ్రమిస్తున్నారని అన్నారు. ప్రపంచ నాయకుడిగా మోదీ ఏదగడం భారతీయులుగా గర్వించదగ్గ విషయం అన్నారు. మోదీ లాంటి బలమైన నాయకత్వాన్ని ప్రపంచదేశాలు సైతం కోరుకుంటున్నాయని అన్నారు. మోదీ జన్మదినం సందర్భంగా దేశవ్యాప్తంగా అనేక సేవకార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఇందూర్ జిల్లా వ్యాప్తంగా కూడా అక్టోబర్ 2 వరకు ప్రతి గ్రామంలో సేవా కార్యక్రమాలు నిర్వహించి మోదీగారికి బహుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేసారు. గత కొద్దీ రోజుల నుండి చెత్త నిల్వ ఉండటం పై మున్సిపల్ సిబ్బందిపై ఎమ్మెల్యే మండిపడ్డారు. రోజు చెత్తసేకరణ జరగాలని, చెత్త నిల్వలు కనిపిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, మున్సిపల్ సిబ్బంది,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరస్థాయిలో ప్రవహిస్తున్న చెరువులు కుంటల వద్దకు ఎవరు వెళ్లకూడదు

**(మొదటి పేజి తరువాయి)**

ఉన్న ప్రాంతాలకు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని, అన్ని రకాల విద్యాసంస్థలలో శుభ్రమైన పౌష్టికాహారం అందేలా చూడాలని, గ్రామాలు, పట్టణాలలో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, రెగ్యులర్గా పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు, పిడుగులు పడే అవకాశం ఉన్నందున ప్రమాదానికి గురికాకుండా ఉరుములు పడే సమయంలో ఇండ్లలోనే ఉండాలని, ఎత్తయిన టవర్లు, విద్యుత్ స్తంభాలు, చెట్ల కిందికి వెళ్లరాదని, పొలాలకు, నీటి వనరుల వద్దకు వెళ్లారాదని, ఎలక్ట్రానిక్ పరికరాలకు దూరంగా ఉండాలని, బహిరంగ ప్రదేశంలో ఉంటే తక్కువ ఎత్తులో నేలపై వంగి కూర్చొని చెవులను మూసుకోవాలని సూచించారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శ

**సూర్య మోపాల్**

డీసీసీబీ వైస్ ఛైర్మెన్ చెంద్రశేఖర్ రెడ్డి మంగమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే భూపతి రెడ్డి వారి నివాసానికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. వెంట ఏఎంసీ ఛైర్మెన్ ముప్పగంగారెడ్డి. మునిపల్లి సాయరెడ్డి. మోపాల్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సాయిరెడ్డి. అశోక్ తదితరులున్నారు.

# ఛలో ఎస్పీడీ  ఆఫీస్" పిలుపును జయప్రదం చేయుండి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

జిల్లాలో కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్లకు వేతనాల పెంపు, ఖాళీ పోస్టుల భర్తీ, పని భారం తగ్గింపుకై ఈనెల 22న  ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్స్ యూనియన్ (టియుసిఐ) ఆధ్వర్యంలో జరిగే "ఛలో ఎస్పీడీ ఆఫీస్ " కార్యక్రమం పోస్టర్లను కామారెడ్డి జిల్లా  రాజంపేట, జంగంపల్లి, మాచారెడ్డి, టేక్రియాల్ కేజీబీవీ ల వద్ద ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. సుధాకర్  మాట్లాడుతూ రాష్ట్రంలో కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్లకు కనీస వేతనాలు కూడా అమలు కావడం లేదన్నారు. పని భారం విపరీతంగా పెరిగిందన్నారు. రిటైర్ అయిన కార్మికులకు గ్రాట్యూటీ చెల్లింపులు లేవన్నారు. విద్యార్థుల సంఖ్య పెరుగుతుంటే, సిబ్బంది సంఖ్య తగ్గుతుంధని ఆవేదన వ్యక్తం చేశారు. కాలేజీలుగా అప్ గ్రేడ్ ఐన, కొత్తగా



మంజూరైన కేజీబీవీలకు తగిన సిబ్బందిని నియమించలేదన్నారు. డ్యూటీ చార్ట్, వీక్లీ ఆఫ సక్రమంగా అమలు కావడం లేదన్నారు. ఒకవైపు ధరలు పెరుగుతుంటే, వేతనాలు పెరగక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. పని భారం విపరీతంగా పెరిగి కేజీబీవీ వర్కర్లు  అనారోగ్యాలకు గురవుతున్నారన్నారు. ఇప్పటికైనా నాన్ టీచింగ్ వర్కర్లకు వేతనాలు 26వేలకు పెంచాలని, పని భారం తగ్గించాలని ఖాళీ పోస్టులను, భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. నాన్ టీచింగ్, వర్కర్లకు నైట్ డ్యూటీ లను రద్దు చేయాలని, హెల్త్ ఇన్సూరెన్స్ ని అమలు చేయాలని,  రిటైర్ అయిన ఉద్యోగులకు గ్రాడ్యుటీని చెల్లించాలన్నారు. అధికారంలోకి రాగానే పర్మినెంట్ చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని ఇప్పటికీ నిలబెట్టుకోలేదన్నారు. వీరి న్యాయమైన డిమాండ్లను పరిష్కరం కోసం ఈనెల 22న హైదరాబాదులోని స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ (ఎస్పీడీ) ఆఫీస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలోని అన్ని కేజీబీవీల నాన్ టీచింగ్ వర్కర్లు ఈ కార్యక్రమంలో పాల్గొని, జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ పోస్టర్ల ఆవిష్కరణలో PDSU జిల్లా అధ్యక్షుడు సురేష్, కేజీబీవీ సిబ్బంది శశికళ, మమత, స్వరూప, సబిత, విజయలత, శిరీష, మాధవి, గంగామణి, గంగాలక్ష్మి, లలిత, యాదమ్మ, వాణి, లక్ష్మీ, యమున తదితరులు పాల్గొన్నారు.

## తాత్కాలికంగా  తెలంగాణ -మహారాష్ట్ర కు రాకపోకల బంద్

**సూర్య రెంజల్**



త్రివేణి సంగమ గోదావరి ఉగ్రరూపం దాల్చి పొంగి పొర్లుతూ పరవళ్ళు తొక్కుతూ ప్రవహించడంతో ఇరు రాష్ట్రాలకు రాకపోకలు బంద్ అయ్యాయి. రెంజల్ మండలంలోని కందకుర్తి త్రివేణి సంగమ గోదావరి గురువారం ఉదృతంగా ప్రవహించింది. తెలంగాణ– మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతం కావడంతో ఇరు రాష్ట్రాలకు రాకపోకలు బంద్ అయ్యాయి. ఎగువ ప్రాంతమైనట్టువంటి మహారాష్ట్ర మరియు మంజీర నది అయినటువంటి నిజాం సాగర్ ప్రాజెక్టు నుండి భారీ ఎత్తున వరద నీరు లక్షల క్యూసెక్కులకు పైగా రావడంతో గోదావరి నదిపై ఉన్నటువంటి బ్రిడ్జి వద్ద పొంగి పారుతూ ప్రవహించింది. ఉదయం నుండి సాయంత్రం వరకు నదీ బ్రిడ్జి వద్ద ఉధృతంగా నీరు ప్రవహించడంతో రాకపోకలు జరగకుండా తహసిల్దార్ శ్రవణ్ కుమార్ ఎంపీడీవో కమలాకర్ ఎస్సై చంద్రమోహన్ మరియు అధికారులు పర్యవేక్షణ చేపట్టారు. నది పరివాహక  ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, జాలర్లు, పశువుల కాపర్లు నది వైపు వెళ్ళవద్దని హెచ్చరికలను జారీ చేశారు.

## ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య రెంజల్**

నేడు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని ఇట్టి అవకాశాన్ని మండలంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆరోగ్య విస్తీర్ణ అధికారి కరిపే రవీందర్ తెలిపారు. శుక్రవారం రోజు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్యశాఖ అధికారి రాజశ్రీ ఆదేశాల మేరకు స్వస్తి నారీ శాసక్తి పరిహార అభియాన్ ఆరోగ్య మహిళా శక్తివంతమైన కుటుంబం అనే కార్యక్రమంలో భాగంగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరుగుతున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో ముఖ్యంగా మహిళలకు గైకాలజిస్ట్ రమ్యతో, జనరల్ మెడిసిన్, ఫిజీషియన్ శ్రీకాంత్ తో, డెంటల్ డాక్టర్ నీలిమ తో  చికిత్సలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వైద్య శిబిరంలో పాల్గొనవలసిన ప్రజలు ఆధార్ కార్డును తప్పనిసరిగా తీసుకొని రాగలరని, మండల ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొనున్నారు.

## వంజరి కులస్తుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య మాక్లూర్**



మండలంలోని గుంజీలి గ్రామంలో గురువారం వంజరి కులస్తుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వంజరి కులస్తులంతా రానున్న రోజుల్లో ఐక్యంగా సంఘటితం కావలసిన అవసరం ఉందన్నారు.కుల పెద్దలు,యువకులు కండువాలు వేసుకొని ఓ కొత్త వైబ్ ను తీసుకువచ్చురు.ఈ కార్యక్రమంలో కుల పెద్దలు,యువకులు,తదితరులు పాల్గొన్నారు.

## పీజీ ప్రథమ సంవత్సరం రెండవ సెమిస్టర్ ఫలితాలు విడుదల

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (స్వయం ప్రతిపత్తి) కామారెడ్డి పీజీ ప్రథమ  సంవత్సర  రెండవ సెమిస్టర్ ఫలితాలను గురువారం తెలంగాణ యూనివర్సిటీ  పరీక్షలు నియంత్రణ అధికారి ప్రొఫెసర్ కే.సంపత్ కుమార్ మరియు ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే విజయ్ కుమార్  వెల్లడించినట్టు కళాశాల పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ కె. కిష్టయ్య  తెలిపారు. రెండవ సెమిస్టర్ విద్యార్థులు 81 శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపల్ తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ యూనివర్సిటీ పీజీ అదనపు పరీక్షల నియంత్రణ అధికారి సంపత్ కుమార్, కళాశాల అదనపు పరీక్షల నియంత్రణ అధికారులు ఏ రాజేందర్, ఎన్ .రాములు పాల్గొన్నారు.

## అద్దె బకాయిలు చెల్లించలేదని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయానికి తాళం

**సూర్య బోధన్**




బోధన్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయానికి సంబంధించి 36 నెలలుగా నెలకు రూ. 74 వేల చొప్పున మొత్తం రూ. 26 లక్షల అద్దె బకాయిలు చెల్లించక పోవడంతో భవన యజమాను లు గురువారం తాళం వేశారు. యజమా నులు పదేపదే వినతి చేసినప్పటికీ అధికారుల స్పందన లేకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు వారు తెలిపారు. దీంతో అధికా రులు కార్యాలయం వెలుపల నిలిచిపోవాల్సి వచ్చింది. ఇట్టి విషయమై సబ్ రిజిస్టర్ సాయి నాథ్‌ను వివరణ కోరగా తమ ఉన్నతాధికారులు యజమానులతో చర్చలు జరుపుతున్నారని, త్వరలో కార్యాలయం తెరిపించే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలోని అనేక సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నా, కనీస వసతులు లేకపోవడమే కాకుండా, అద్దె బకాయిలు చెల్లించడంలోనూ ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. ఈ పరిస్థితుల వల్ల దూర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవు తున్నారు. తక్షణమే ప్రభుత్వ స్థాయిలో స్పందించి సమస్యను పరిష్కరిం చాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## అక్రమ రేషన్ బియ్యం పట్టివేత

**సూర్య మోపాల్**

రాష్ట్ర ప్రభుత్వం పేదలకు సరఫరా చేసిన రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న వాహనాన్ని పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఎచ్ వో సుస్మిత తెలిపారు. పోలీసులు తనిఖీలు చేస్తున్న సమయంలో అటుగా వచ్చిన మినీ వాహనాన్ని తనిఖీ చేయగా అందులో 20.70 క్వింటళ్ల బియ్యం ఉన్నాయి. వాహనం నడుపుతున్న మోపాల్ మండల్, కాల్పోల్ తండాకు చెందిన రుడవత్ కృష్ణ పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఎచ్ వో పేర్కొన్నారు.

## తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా లింగాల గంగాధర్

**సూర్య ఇందూర్**



నిజామాబాదు జిల్లా డిచ్ పల్లి మండలం సుద్దపల్లి గ్రామానికి చెందిన లింగాల గంగాధర్ కు నిన్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కొత్తగా పార్టీ పెట్టిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ లో కీలక పదవి పార్టీ ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా లింగాల గంగాధర్ మాట్లాడుతూ ఒక మారుమూల గ్రామం నుంచి వచ్చిన నాకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించిన ఎమ్మెల్సీ పార్టీ అధ్యక్షుడు తీన్మార్ మల్లన్నకు హృదయపూర్వక ధన్యవాదాలు.తెలిపారు. బీసీలు తమ హక్కులను కాపాడుకోవాలని అత్యధిక జనాభా కలిగిన బీసీలకు రాజ్యాధికారం రావాలంటే తెలంగాణ రాజ్యాధికార పార్టీతోనే సాధ్యమవుతుందని ఈ సందర్భంగా లింగాల గంగాధర్ తెలిపారు. బీసీల కోసం ఈ యొక్క పార్టీ పనిచేస్తుందని తెలిపారు. మేధావులు, యువకులు, మహిళలు ,అందరూ ఈ పార్టీలో చేరి పటిష్టం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా గంగాధర్ తెలిపారు.ఈయన నియమకం పట్ల గ్రామస్తులు యువకులు హర్షం ఆ వ్యక్తం చేశారు.

## తాగునీటి కోసం రోడ్డెక్కిన మహిళలు

**- మైలారంలో తీవ్ర నీటి ఎద్దడి**

**సూర్య నసురుల్లాబాద్**



. బాన్సువాడ నియోజకవర్గం మండలం మైలారం గ్రామంలో తాగునీటి సమస్య ఉధృత మైంది.ఐదు రోజులుగా నీటి సరఫరా లేక పోవడంతో గురువారం గ్రామ మహిళలు ఆగ్రహావేశానికి గురై ఖాళీ బిందెలతో రోడ్డుపైకి వచ్చారు. నసు రుల్లాబాద్,మిర్జాపూర్ ప్రధాన రహదారి పైరాస్తారోకో చేపట్టారు. ఓట్లకోసం ఇంటిం టికీ వస్తారు,ప్రజల సమస్యలు పట్టించు కోరా అంటూ నినాదాలు చేశారు.మాకు నీళ్లు కావాలి, ఖాళీ హామీలు వద్దు అంటూ తమ గోడు వెల్లబోసుకున్నా రు.7వ వార్డు మహిళలు మాట్లాడుతూ అధికారులు,నాయకులకు పలుమార్లు మొరపెట్టుకున్నాం ,ఎవరూ పట్టించు కోలేదు. పిల్లల కు,పెద్దలకు నీళ్లు దొరకక ఇబ్బందు లుపడుతున్నాం.అందుకే రోడ్డు పైకి రావాల్సివచ్చింది అని ఆవేదన వ్యక్తం చేశారు. మాసమస్య వెంటనే పరిష్కరించండి ,మాకు తాగునీరు అందించండి అంటూమహిళలు నిరసన వ్యక్తంచేశారు .అధికారులు,ప్రజా ప్రతిని ధులు సమస్య పై స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు డెస్క్ ల పంపిణీ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి ఆధ్వర్యంలో నేడు పాల్వంచ జడ్.పి.ఎచ్.ఎస్ పాఠశాలలో గురువారం రోజున 184 డ్యుయల్ డెస్క్ లు పంపిణీ చేసారు. రోటరీ క్లబ్ సికింద్రాబాద్ సన్ రైజర్స్ వారి సహకారంతో సి ఎస్ ఆర్ ఫండ్స్ కింద ఈ డొనేషన్ కార్యక్రమం నిర్వహించారు. కామారెడ్డి డీఈవో రాజు  ముఖ్య అతిధిగా, రోటరీ అసిస్టెంట్ గవర్నర్ డాఎయం. జైపాల్ రెడ్డి  విశిష్ట అతిధిగా హాజరైనారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు సౌకర్యాలు కలిగించడం ద్వారా వారికి చదువుకోవడానికి మరింత అవకాశం కలుగుతుందని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. గోవర్ధన్ రెడ్డి విద్యార్థులకు తగు వసతులు కల్పిస్తున్న రోటరీ క్లబ్ కు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రోటరీ ప్రెసిడెంట్ శంకర్ , సెక్రటరీ కృష్ణహరి, జిల్లా సైన్స్ అధికారి సిద్దరాంరెడ్డి, ఎంఈవో రామమనోహర్ రావు, ఎపిపిసి చైర్మన్ అనిత , రోటరీ సభ్యులు రాజేష్, సుధాకర్, సంతోష్, స్కూల్ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.

## కళాశాలలో బతుకమ్మ సంబరాలు

**సూర్య మాక్లూర్**



మండలంలోని దాస్ నగర్ సాంఘిక సంక్షేమ మహిళ డిగ్రీ కళాశాలలో గురువారం తెలంగాణ సాంస్కృతిక సంప్రదాయానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు .అధ్యాపకులు ,విద్యార్థులు రంగు,రంగుల పూలతో బతుకమ్మలను తయారు చేసి ఆటపాటల్లో పాల్గొన్నారు.అనంతరం బతుకమ్మలను నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ జిల్లా కేంద్రంలో భారీ చోరీ

**- తాళం వేసిన ఇంట్లో కి చొరబడ్డ దొంగలు -10 లక్షల విదేశీ కరెన్సీ,పది తులాల బంగారం చోరీ**

**సూర్య ఇందూర్**



నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఓ తాళం వేసిన ఇంటిని టార్గెట్ చేసిన దొంగలు భారీ చోరీకి పాల్పడ్డారు.. ఇంట్లో ఎవరు లేని సమయంలో దొంగలు ఇంటి కిటికీ గ్రిల్ ను తొలగించి లోనికి దూకారు. నిజామాబాద్ నగరంలోని 5 వ.టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం జరిగిన ఈ దోపిడీ వివరాలు ఇలా ఉన్నాయి. నగర శివారు లోని బాబన్ సహాడ్ ప్రాంతంలో నివాసము ఉండే నిషాత్ ఆఫ్రిన్ అనే మహిళ అర్సపల్లిలోని తమ బంధువుల ఇంట్లో ఫంక్షన్ ఉండడంతో బుధవారం ఇంటికి తాళం వేసి అక్కడికి వెళ్ళింది. గురువారం ఉదయం వారు ఇంటికి తిరిగి వచ్చేసరికి ఇంట్లోని బీరువా ధ్వంసం చేసి వస్తువులన్నీ చిందరవందరుగా పడి ఉండడంతో అనుమానం వేసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటన స్థలాన్ని పరిశీలించగా దుండగులు ఇంటి కిటికీ గ్రిల్లు స్క్రూ డ్రైవర్తో తొలగించి లోనికి ప్రవేశించి దోపిడీకి పాల్పడిన ఆనవాళ్లను పోలీసులు గుర్తించారు. ఈ చోరీలో సుమారు పది లక్షల వరకు విదేశీ కరెన్సీ తో పాటు పది తులాలు బంగారం దోపిడీకి గురైన ట్లు బాధితులు తెలిపారు. విషయం తెలియడంతో ఇది స్థానికుల దొంగల పని కాదని కిటికీ గ్రిల్ తొలగించి దోపిడీకి పాల్పడేది మహారాష్ట్ర ప్రాంతానికి చెందిన ముఠా దోపిడి చేశారని అనుమానం వ్యక్తం చేశారు. విషయం తెలియడంతో సిసిఎస్ ఏసీపీ నాగేంద్ర చారి ఘటనా స్థలానికి వెళ్లి దోపిడీ జరిగిన తీరును పరిశీలించారు. సహజంగా కిటికీ గ్రిల్ తొలగి ంచి దోపిడీలకు పాల్పడేది అంతర్రాష్ట్ర ముఠా పనేనని ఏసీపీ అనుమానాలు వ్యక్తం చేశారు. దోపిడి ముఠాను త్వరలోనే పట్టుకుంటా మని ఆయన పేర్కొన్నారు. ఘటన స్థలానికి ఐదవ టౌన్ ఎస్ హెచ్ ఓ గంగాధర్ తోపాటు క్లూస్ టీం చేరుకొని ఆధారాలు సేకరించారు. బాధి తుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ముందుగా 20 తులాల బంగారం చోరీ అయి నట్లు బాధితులు తెలిపి నప్పటికీ ఇంట్లోనే ఓ గదిలో బంగారు బిస్కెట్ ఇంటి యజమానికి దొరికినట్లుగా పోలీసులు తెలిపారు.

## ఏండ్లు గడుస్తున్న ప్రారంభోత్సవానికి నోచుకోని నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ నూతన భవనం

**- అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిన రూరల్ నూతన పోలీస్ స్టేషన్ భవనం**

**సూర్య ఇందూర్**




నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని చంద్ర శేఖర్ కాలనీ లో గల ఉన్నటువ ంటి రూరల్ పోలీస్ స్టేషన్ భవనాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కూల్చివేసి అదే స్థలంలో నిజామాబాద్ నూతన రూరల్ పోలీస్ స్టేషన్ భవనాన్ని నిర్మించారు. దీంతో కంటేశ్వర్ హౌసింగ్ బోర్డ్ కాలనీలో గల అద్దె భవనం లోకి రూరల్ పోలీస్ స్టేషన్ విధులు కొనసాగుతున్నాయి. దాదాపు 6 నుండి 8 సంవత్సరాలు గడుస్తున్న కొన్ని అరకొక మరమ్మత్తులు జరగక ప్రారంభోత్సవానికి నోచుకోక అసాంఘిక కార్యకలాపాలకు జల్సాలకు అడ్డాగా మారి ంది. రాత్రి అయితే చాలు మద్యం బాబులకు ఈ నూతన పోలీస్ స్టేషన్ భవనం అడ్డాగా మారిందని దీంతో తాము తీవ్ర ఇబ్బందులకు గురవుతు న్నామని స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం చంద్రశేఖర్ కాలనీలో గల రూరల్ పోలీస్ స్టేషన్ భవనానికి తాత్కాలిక మరమ్మతులు నిర్వహించి పోలీస్ స్టేషన్ ప్రారంభించవలసిందిగా కాలనీ వాసులు కోరుతున్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేసిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండల కేంద్రానికి చెందిన గజవాడ మహేష్ కు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారా గౌడ్ చేతుల మీదుగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేశారు.గురువారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావు ఆదేశాల మేరకు 43 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును బాధితునికి ఇవ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో లింగంపేట్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రసాద్ గౌడ్,మదన్మోహన్ యూత్ ఫోర్స్ మండల అధ్యక్షుడు నగేష్,పాల్గొన్నారు.

## తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా లింగాల గంగాధర్

**సూర్య ఇందూర్**

నిజామాబాదు జిల్లా డిచ్ పల్లి మండలం సుద్దపల్లి గ్రామానికి చెందిన లింగాల గంగాధర్ కు నిన్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కొత్తగా పార్టీ పెట్టిన తెలంగాణ రాజ్యాధి కార పార్టీ లో కీలక పదవి పార్టీ ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా లింగాల గంగా ధర్ మాట్లాడుతూ ఒక మారుమూల గ్రామం నుంచి వచ్చిన నాకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించిన ఎమ్మెల్సీ పార్టీ అధ్యక్షుడు తీన్మార్ మల్లన్నకు హృదయపూర్వక ధన్యవాదాలు.తెలిపారు. బీసీలు తమ హక్కులను కాపాడుకోవాలని అత్యధిక జనాభా కలిగిన బీసీలకు రాజ్యాధికారం రావాలంటే తెలంగాణ రాజ్యాధికార పార్టీతోనే సాధ్యమవుతుందని ఈ సందర్భంగా లింగాల గంగాధర్ తెలి పారు.

## ఏఎస్ఐ కి ప్రశంస పత్రం

**సూర్య- నవీపేట్**




వినాయక చవితి, మిలాద్ ఉన్ నబి పండగలను శాంతియుతంగా నిర్వహించిన సిబ్బందిని సిపి సాయి చైతన్య గురువారం తన కార్యాలయంలో అభినందించారు. అందులో భాగంగా మండల కేంద్రంలో వినాయక చవితి, మిలద్ ఉన్ నబి పండుగలను శాంతియుతంగా నిర్వహించేందుకు కృషిచేసి ఉత్తమంగా విధులు నిర్వహించిన స్థానిక పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ షేక్ గఫర్ కు సిపి చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందజేసి సన్మానించారు. రాబోయే నవరాత్రి ఉత్సవాలు, దీపావళి పండుగలను ప్రజలందరూ శాంతియుతంగా జరుపుకునేందుకు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ షేక్ గఫర్ మాట్లాడుతూ. తన సేవలను గుర్తించి ప్రశంస పత్రాన్ని అందజేసిన సిపి సాయి చైతన్య కు కృతజ్ఞతలు తెలుపుకున్నారు.

## పెన్షన్ల పెంపు కోసం రెవిన్యూ ఆఫీస్ ముట్టడి

**- ఈ నెల 20న గ్రామ పంచాయతీల ముట్టడికి పిలుపు**

**- కనక ప్రమోద్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు**

**సూర్య బాల్కొండ/ముప్కాల్**



ఎమ్మార్పీఎస్, విహెచ్పీఎస్, సీహెచ్పీఎస్ ముప్కాల్ మండలాల కమిటి ఆధ్వర్యంలో పెన్షన్ల పెంపు కోసం, కొత్త పెన్షన్ల మంజూరు కోసం ముప్కాల్ తహసీల్దార్ కార్యాలయంను ముట్టడించారు. ఈ సందర్భంగా స్థానిక తహసీల్దార్ ముంతాజ్యొద్దీన్ కు డిమాండ్లతో కూడిన వినతిపత్రంను సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచార సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో పెన్షన్లను పెంచుతామని ఇచ్చిన హామీని పక్కన పెట్టి వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలు, గీత, నేత కార్మికుల యొక్క గొంతు కోస్తున్నారని అన్నారు. పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో గత 3 నెలలుగా పెన్షన్ల కోసం ప్రజాస్వామికంగా పోరాటం కొనసాగిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందన్నారు. సమస్యలను పరిష్కరించక పోతే ఈ నెల 20న గ్రామ పంచాయతీల ముట్టడికి పిలుపును ఇస్తామ న్నారు. రానున్న రోజులలో పెన్షన్ల పెంపు కోసం, కొత్త పెన్షన్ల మంజూరు కోసం పోరాటాన్ని మరింత ఉదృతం చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరి ంచారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గోపు శ్రీకాంత్, శ్రీరామ్ సాగర్, నాయకులు గద్దల రాజేశ్వర్ మాదిగ, మకురి మహేష్ మాదిగ, గుంటి నిశాంత్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం పట్టివేత.. వ్యక్తిపై కేసు నమోదు

**- సీఐ సంపత్ కృష్ణ**

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి పట్టణానికి కూతవేటు దూరంలో ఉన్నటువంటి పాల్వంచ మండలానికి చెందిన ఆరేపల్లి గ్రామంలో నిజామాబాద్ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి ఎక్సైజ్ అధికారి హనుమంత రావు ఆదేశాల మేరకు గురువారం రోజున దాడి చేయగా ఓం ఇంట్లో అక్రమంగా నిలువ ఉంచినటువంటి 55 సీసాల మిలటరీ మద్యాన్ని పట్టుకున్న కామారెడ్డి ఎక్సైజ్ అధికారులు , సంబంధిత వ్యక్తి అనుమండ్లపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు, ఈ ఆపరేషన్ లో కామారెడ్డి ఎక్సైజ్ సిఐ సంపత్ కృష్ణ , ఎస్సై విక్రం, సిబ్బంది దేవా, పాషా , మైసరాజు పాల్గొన్నారు.

## అక్రమ కట్టడాన్ని పరిశీలించిన డి ఎల్ పి ఓ

**సూర్య- నవీపేట్**



మండల కేంద్రంలో గల ఆరో వార్డులు రోడ్డును కబ్జా చేసి ఎలాంటి అనుమతులు లేకుండా ఇంటి నిర్మాణం చేపడుతున్నారని, అక్రమ ఇంటి నిర్మాణపై తగు చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు ప్రజావాణిలో ఇచ్చిన ఫిర్యాదు మేరకు గురువారం డి ఎల్ పి ఓ శ్రీనివాస్ ఇంటి నిర్మాణాన్ని పరిశీలించారు. అనంతరం ఇంటి నిర్మాణానికి సంబంధించిన పత్రాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆయనతోపాటు మండల పంచాయతీ అధికారి రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి రవీంద్ర నాయక్, కారోబర్ రమేష్, ఫిర్యాదుదారులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయునికి సన్మానం

**సూర్య- నవీపేట్**



యంచ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహించి ఎడపల్లి మండలం ఠనాకలన్ గ్రామానికి బదిలీపై వెళ్లిన ముల్కీ నర్సయ్య ను గ్రామ స్తులు గురువారం పాఠశాల ఆవరణలో ఘనంగా సన్మానించారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ. పాఠశాల విద్యార్థులను తన పిల్లలుగా భావి ంచి ఎంతో మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి భవిష్యత్తుకు బాటలు వేశారని అన్నారు. మీ సేవలను మా గ్రామస్తులు ఎప్పటికీ గుర్తుంచుకుం టారని, మీరు ఉన్నత స్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా మని అన్నారు. ఈ కార్యక్రమంలో లాలు యాదవ్, సిందే ధర్మాజీ, బ్యాగరి సాయిలు, కారడి విజయ్ కుమార్, ఆర్ సాయిలు, రోశయ్య పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరికి రెండు రోజుల సాధారణ జైలు శిక్ష

**సూర్య బాల్కొండ/ముప్కాల్**



ముప్కాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం రోజు పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. స్పెషల్ డ్రైవ్ లో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వారికి కౌన్సిలింగ్ చేసి ఆర్మూర్ కోర్టు ఎదుట హాజరుపరిచారు. మద్యం త్రాగి డ్రైవింగ్ లో పట్టుబడిన ఆవుల గంగాధర్, దండుగుల నర్సయ్య అను ఇద్దరు వ్యక్తులను కోర్టుకు హాజరుపరచగా ఆర్మూర్ సెకండ్ క్లాస్ మ్యాజిస్ట్రే ట్ గట్టు గంగాధర్ వారికి మొత్తం రెండు రోజుల సాధారణ జైలు శిక్షను విధించినట్లు ముప్కాల్ ఎస్ఐ వి.రజినీకాంత్ తెలిపారు.

## అక్రమ రేషన్ బియ్యం పట్టివేత

**సూర్య మోపాల్**

రాష్ట్ర ప్రభుత్వం పేదలకు సరఫరా చేసిన రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న వాహనాన్ని పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఎచ్ వో సుస్మిత తెలిపారు. పోలీసులు తనిఖీలు చేస్తున్న సమయంలో అటుగా వచ్చిన మినీ వాహనాన్ని తనిఖీ చేయగా అందులో 20.70 క్వింటళ్ల బియ్యం ఉన్నాయి. వాహనం నడుపుతున్న మోపాల్ మండల్, కాల్పోల్ తండాకు చెందిన రుడవత్ కృష్ణ పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఎచ్ వో పేర్కొన్నారు.

# బ్లడ్ క్యాన్సర్ ప్రాణాంతక వ్యాధి కాదు

**- చికిత్సతో నయం చేయవచ్చు - సెప్టెంబర్ మాసంను బ్లడ్ క్యాన్సర్ మాసంగా జరుపుకుంటారు**

**- హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ సీనియర్ వైద్యులు డాక్టర్ గణేష్ జైశెత్వార్**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

రక్త క్యాన్సర్ ప్రాణాంతకమైన వ్యాధి కాదని అత్యాధునిక వైద్య విధానం ద్వారా నయం చేయవచ్చని హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ సీనియర్ వైద్యులు డాక్టర్ గణేష్ జైశెత్వార్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ మాసం రక్త క్యాన్సర్ దినోత్సవం గా జరుపబడుతుందని, రక్త క్యాన్సర్ అనేది ప్రాణాంతకమైన వ్యాధి కాదని ఇట్టి వ్యాధిని అత్యాధునిక చికిత్స ద్వారా నయం చేయవచ్చని తెలిపారు. ఇట్టి క్యాన్సర్ అత్యంత ఖరీదైన వైద్యం అభివృద్ధి చెందిన దేశాలలో 10 కోట్ల రూపాయల ఖర్చు అవుతుందని, ఇక్కడ మాత్రం 20 లక్షల లో ఇట్టి వైద్యం పూర్తవుతుందని తెలిపారు.నిజామాబాద్ జిల్లాకు చెందిన ప్రతాప్ అనే బాలుడు బ్లడ్ క్యాన్సర్ తో బాధపడుతూ చికిత్స నిమిత్తం హైదరాబాదులోని యశోద ఆసుపత్రిని సంప్రదించగా 2014 నుండి 2017 వరకు చికిత్స అందజేయడంతో బాలుడు అత్యంత మెరుగై క్రీడలలో చదువులో రాణిస్తున్నాడని, 13 సంవత్సరాల సోమేశ్వర్ ఇదే వ్యాధితో బాధపడుతుంటే అతనికి కూడా చికిత్స అందజేయడం జరిగిందని దీనితో బాలుడు చలాకీగా ఉన్నాడని, వర్ని మండలానికి చెందిన రామారావు 8 సంవత్సరాల నుండి రక్త క్యాన్సర్ వ్యాధికి చికిత్స తీసుకొని సమాజంలో చలాకీగా పని చేసుకుంటున్నారని వివరించారు. రక్త క్యాన్సర్లు ఒకప్పుడు భయం అనిశ్చితి ని కలిగించాయని కానీ 2025 లో ఖచ్చితమైన వైద్యం రోగనిరోధక చికిత్సలు లక్ష్యంగా చేసుకున్న మందులు అధునాత ఎముక మజ్జ బోన్ మారో మార్పిడి కారణంగా అనేక రకాల రక్త క్యాన్సర్లు రక్త రుగ్మతలలో 90% మించిపో యాయని నేడు రోగులు బతికేవారు కాదని వారు పూర్తిగా సాధారణ ఆరోగ్యకరమైన జీవితాలను ఇట్టి చికిత్స ద్వారా గడుపుతున్నారని అన్నారు. భారతదేశంలో ప్రతి 20 సెకండ్లకు ఎవరైనా ఒకరు రక్త క్యాన్సర్ కారణంగా తమ ప్రాణాలను కోల్పోతున్నారని అయినప్పటికీ మన దేశంలో అందుబాటులో ఉన్న ఆధునిక సంరక్షణతో నేడు చాలామంది రోగులలో రక్త క్యాన్సర్ నయమవుతుందని అన్నారు. ఆరోగ్యం డబ్బు లాంటిదని మనం దానిని కోల్పోయే వరకు దాని విలువ గురించి మనకు నిజమైన ఆలోచన ఉండదని ఆయన ప్రత్యేకంగా గుర్తు చేశారు. క్యాన్సర్ అంటేనే భయపడే రోజులు పోయాయని ప్రతి క్యాన్సర్ కి చికిత్సలు తప్పకుండా చేయబడతాయని చికిత్సలతో నయమవుతాయని తెలిపారు.




## ఇసుక మేటల తొలగింపు పనులు వేగవంతం చేయాలి

**-చెరువుల మరమ్మతులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలి -జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**సూర్య,లింగంపేట్**

వరద బాధిత రైతులకు లబ్ది కలిగేలా పొలాల్లో వేసిన ఇసుక మేటల తొలగింపు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులకు ఆదేశించారు.ఆయన గురువారం లింగంపేట్ మండలంలోని బురిగిద్ద గ్రామాన్ని సందర్శించి ఇటీవల కుర్షిన అకాల వర్షాలకు వరదలతో రైతుల పంట పొలం లో ఇసుక మేటలు పెట్టిన రైతు సబావత్ లక్ష్మీ పొలంలో ఉపాధి హామీ క్రింద చేపట్టిన ఇసుక మేటల తొలగింపు కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి బాధిత రైతుతో మాట్లాడి అధైర్య పడవద్దని మీ పంట పొలంలో పెట్టిన ఇసుక మేటలను పూర్తిస్థాయిలో తొలగిస్తామని ధైర్యం ఇచ్చారు.ఇసుక మేటల తొలగింపులో ఉపాధి హామీ కూలీలకు ఒక్క లక్ష ఇరవై ఒక్క వేల రూపాయలు కూలి డబ్బులు చెల్లించి ఈ పొలంలో ఉన్న 1200 క్యూబిక్ మీటర్ల ఇసుకను పూర్తి స్థాయిలో తొలగిస్తామని తెలిపారు.అధిక వర్షాలతో సంభవించిన వరదల వలన రైతుల పంట పొలాలు వేసిన ఇసుక మేటల వలన నష్టపోయిన బాధిత రైతులకు అత్యధికంగా లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. లింగంపేట్ మండలంలోని 41 గ్రామాలలో 287 ఎకరాల్లో ఇసుక మేటలు వేయడం జరిగిందని వెంటనే ఎంత ఇసుక మేటలు వేసిందో కొలిచి పూర్తి స్థాయిలో ఇసుకని తొలగించి మళ్లీ పంటలు వేసుకునేలా సిద్ధం చేయాలని అన్నారు. తొలగించిన ఇసుకను ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి, ప్రభుత్వ నిర్మాణాలకు ఉపయోగించాలని ఎంపీడీవో నరేష్ ను ఆదేశించారు.ఇసుక మేటల తొలగింపు కార్యక్రమం ప్రత్యక్షంగా పర్యవేక్షించాలని డిఆర్డిఓ అధికారి సురేందర్ కు సూచించారు.మళ్లీ ఇలాంటి భారీ వర్షాలు కురిస్తే పొలంలో ఇసుక మేటలు వేయకుండా చేపట్ట వలసిన పనులను పరిశీలించవలసిందిగా అధికారులకు సూచించారు.పంట నష్టం వివరాలను పూర్తి స్థాయిలో సేకరించాలని వ్యవసాయ అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా ఇరిగేషన్ సిఈ శ్రీనివాస్ తో ఫోన్లో మాట్లాడి అధిక వర్షాలతో తెగిపోయిన ఊరకుంట చెరువు సోముల నాయక్ చెరువు,కొండెంగాల చెరువు, మల్లారం పెద్ద చెరువుల తోపాటు,జిల్లావ్యాప్తంగా దెబ్బతిన్న అన్ని చెరువుల మరమత్తు పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలని అన్నారు.అధికారులు క్షేత్రస్తాయిలో పర్యవేక్షించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఆర్డిఓ పార్థసింహారెడ్డి,గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్,ఎంపీడీవో నరేష్,తహసిల్దార్ సురేష్, వ్యవసాధికారి అనిల్ కుమార్,వివిధ శాఖల అధికారులు,ఉపాధి హామీ సిబ్బంది,ఉన్నారు.



## హైదరాబాద్ విమోచన దినోత్సవం చాయాచిత్ర ప్రదర్శనను వీక్షించిన నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే

**- త్యాగాలను స్మరించుకుంటూ, వారు చూపిన బాటలో సాగుదాం - నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నిజాం నిరంకుశ పాలనలో తమ మాన, ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన వారి త్యాగాలను స్మరించుకుంటూ, వారు చూపిన బాటలో సాగుదామని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ తెలిపారు.
గురువారం కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్, ఫీల్డ్ ఆఫీస్ నిజామాబాద్ ఆధ్వర్యంలో గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలో ఏర్పాటు చేసిన హైదరాబాద్ విమోచన దినోత్సవం మూడవ రోజు(చివరి రోజు) ఛాయాచిత్ర ప్రదర్శనకు నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ..... సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ విమోచన దినోత్సవం ఛాయాచిత్ర ప్రదర్శన ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. హైదరాబాద్ లిబరేషన్ లో పోరాడిన నాయకులు ఎవరు, తదితర అంశాలను ఫొటో ఎగ్జిబిషన్‌లో కలవన్నారు. అప్పట్లో జరిగిన వివిధ సంఘటనలు ఫోటో ఎగ్జిబిషన్ లో తెలియజేయడం అభినందించ విషయం అన్నారు. నిజాం నిరంకుశ పాలన నుంచి హైదరాబాద్ సంస్థానాన్ని విముక్తి చేసేందుకు పోరాడిన రామ్‌జి గోండు, కుమురం భీమ్, చాకలి ఐలమ్మ, బండి యాదగిరి, భాగ్యరెడ్డి వర్మ, కోదాటి నారాయణరావు, వందేమాతరం రామచంద్రరావు, తదితరుల ప్రముఖుల ఫొటోలను ఏర్పాటు చేశారన్నారు. అదేవిధంగా స్వచ్ఛభారత్ భాగంగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే, విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి.ధర్మ నాయక్, గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి రామ్ మోహన్ రెడ్డి, కళాశాల పిఆర్ ఓ డాక్టర్ దండు స్వామి, లెఫ్టినెంట్ ఎన్ సిసి ఆఫీసర్ ఎం రామస్వామి, సీబీసీ ఏపీఏ రషీద్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.





## టేక్రియల్ లో స్వస్త్ నారి స్వశక్తి పరివార్ కార్యక్రమ

**సూర్య కామారెడ్డి టౌన్**



దేశవ్యాప్తంగా స్వస్త్ నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 13 వార్డు టెక్రియల్ గ్రామంలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. దేశవ్యాప్తంగా స్వస్త్ నారి స్వశాక్ట్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మధ్యప్రదేశ్ రాష్ట్రం నుంచి వర్చువల్ గా ప్రారంభించడం జరిగింది. మహిళల శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపరచడం ద్వారా కుటుంబాలను బలోపేతం ఎంతో మేలు అని డాక్టర్ రవళి అన్నారు.మహిళా ఆరోగ్యం పై అవగాహన కల్పించడం, పోషకాహార అవసరాలువ్యాధుల నివారణ గర్భధారణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె మహిళలకు సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానసిక ఆరోగ్యం పై దృష్టి ఒత్తిడి నిర్వహణ, ఆత్మవిశ్వాసం పెంపొందించటం కుటుంబ సహకారం పొందే మార్గాలు కుటుంబానికి మహిళల పాత్రను గుర్తించడం జరుగుతుం దన్నారు.ఆరోగ్య శిబిరాలు, బోధన కార్యక్రమాలు, ఆరోగ్యంపై, పోషణపై మహిళలకు ఉచిత వైద్య పరీక్షలు, రక్తపరీక్షలు, బీపీ, షుగర్ లాంటి పరీక్షలు నిర్వహించడం ద్వారా మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపుతోం దన్నారు. ప్రభుత్వ పథకాలపై అవగాహన మాతృశక్తి యోజన, అంగన్వాడీ సేవలు అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సుజాత, ఆశ వర్కర్స్, చెవిటి భవ్య, ముదాం శైలజ, గ్రామస్తులు పాల్గొన్నాయి.

## ప్రధాని పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**- బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్నరాజులు**

**సూర్య బాన్సువాడ రూరల్**



భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా గురువారం బాన్సువాడ పట్టణం లో సేవా పత్వాడ్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు నీలం చిన్నరాజులు హాజరయ్యారు. పట్టణ బస్టాండ్ లో స్వచ్ఛ భారత్ కార్యక్రమం చేపట్టి చెత్తను తొలగిం చి,బ్లీచింగ్ చల్లి పరిసరాలను శుభ్రపరిచారు.ఈ సందర్భంగా నీలం చిన్నరాజులు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ భారతదేశ ప్రతిష్టను ప్రపంచ వ్యాప్తంగా పెంచారు. తాజాగా జీఎస్టీ స్లాబ్ తగ్గించడం వల్ల పేద మరియు మధ్యతరగతి ప్రజలకు ఉపశమనంలభి స్తోంది. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే డబుల్ బెడ్ రూమ్ పథకంలో కేంద్రం రూ. 1,29,000అందిస్తోంది. మోడీనిండునూరేళ్లుఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. బాన్సువాడ నియోజక వర్గ పరిధిలో అవినీతి పెరిగిపోతోంద ని,ఇసుక మాఫియాలవల్ల ప్రభుత్వానికి గండిపడు తోందనీ విమర్శించా రు.అధికార మదంతో అధికార దుర్వి నియోగంచేస్తున్న పాలకులను ప్రజలు గమనిస్తున్నారని,రానున్న రోజుల్లో వారికి తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు.ప్రజాసమస్యలపై ఎలాంటి రాజీ లేకుండా పోరాటంచేయాలి. పార్టీ ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటుంది .అవినీతిపరు లను బహిర్గతం చేసి,ప్రజల ముందు నిలబెట్టాలి. నరేంద్ర మోడీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహనకల్పించాలిఅనిపిలుపునిచ్చారు.కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు కొనాల గంగారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్, కిషన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, చీదర్ సాయిలు, అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్, రూరల్ అధ్యక్షుడు మజ్జిగ శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు తృప్తి ప్రసాద్,సున్నం సాయిలు, పట్టణ ప్రధాన కార్యదర్శి చిరంజీవి, ఉపాధ్యక్షులు గజ్జల మహేష్, అనిల్ సాయి దత్తు, ఓబిసి జిల్లా ప్రధాన కార్య దర్శి చీకట్ల రాజు, బీజేవైఎం మాజీ జిల్లా ఉపాధ్యక్షు డు రాజా సింగ్, అశ్విన్,విశాల్,సాయి రెడ్డి, నాగరాజు,సంతోష్, లక్ష్మణ్, దత్తు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సేవా సమితి ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ మండలంలోని పోతాయి పల్లి గ్రామానికి చెందిన గన్నారం చిన్న సాయిలు ఇటీవల అనారోగ్యం వలన మృతి చెందడంతో అయన కుటుంబ సభ్యులకు గురువారం లింగంపేట్ మండల అంబేద్కర్ సేవా సమితి ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందివ్వడం జరిగిందని సంఘ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ ం సేవా సమితి సభ్యులు బందెల శ్రీకాంత్, గన్నారం అల్లూరి,మాసాని సాయిలు,భూమిని పోచయ్య, చిన్న అల్లూరి,ఆశయ్య,చిన్న కాశీరాం, బాబు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సేవలను మెరుగుపరచడం మీ బాధ్యత

**- జిపిఓల అవగాహన సదస్సులో ఆర్డీవో పార్థ సింహారెడ్డి- ఎల్లారెడ్డి తాసిల్దార్ ప్రేమ్ కుమార్**

**సూర్య ఎల్లారెడ్డి**

తెలంగాణ ప్రభుత్వం గ్రామ పరిపాలన వ్యవస్థను పునరుద్ధరిస్తూ, గతంలో రద్దు చేసిన వీఆర్వో, వీఆర్ఏ వ్యవస్థ స్థానంలో కొత్తగా,గ్రామ పరిపాలన అధికారుల (జీపీవో)ను నియమించింది,అని ఈ నియామకాలకు సంబంధించిన అవగాహన కోసం ఈ సమావేశం ఏర్పాటు చేయబడుతుంది, దీని ముఖ్య ఉద్దేశ్యం గ్రామస్థాయిలో రెవెన్యూ సేవలను మెరుగుపరచ దం మరియు వ్యవస్థను పటిష్టం చేయడం,మే ఈ జిపిఓల అవగాహన సదస్సు అని ఎల్లారెడ్డి ఆర్డిఓ పార్థసింహారెడ్డి తాసిల్దార్ ప్రేమ్ కుమార్ అవగాహన సదస్సులో తెలిపారు. గ్రామ పరిపాలన అధికారి అవగాహన సదస్సులో ఎల్లారెడ్డి తాసిల్దార్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ, ఎల్లారెడ్డి మండలంలోని 24 గ్రామపంచాయతీలో, గ్రామ పరిపాలన అధికారుల ప్రాముఖ్యత: రెవెన్యూ వ్యవస్థ బలోపేతం, ఎంతో ముఖ్యమని



అన్నారు. గతంలో వీఆర్వో, వీఆర్ఏల వ్యవస్థ రద్దు కావడంతో క్షేత్రస్థాయిలో రెవెన్యూ సేవలు మందగించాయి, కనుక గ్రామాలలో ప్రభుత్వం ఈ కొత్త నియామకాలతో రెవెన్యూ సేవలు మళ్లీ గాడిలో పడతాయి, అని జిపి ఓల వ్యవస్థను పునరుద్ధరిచ్చిందని అన్నారు. గ్రామస్థాయి సేవలు: గ్రామస్థాయిలో రెవెన్యూ సేవలను మెరుగుపరచడం, ప్రజలకు ప్రభుత్వ సేవలను అందించడంలో ఈ అధికారులు కీలక పాత్ర పోషించాలి, అని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రద్దు చేసిన వీఆర్ఓ, వీఆర్ఏ వ్యవస్థ స్థానంలో కొత్త గ్రామ పరిపాలన అధికారుల నియామకానికి ప్రభుత్వం నియమించిందని, అర్హులైన వారికి గతంలో వీఆర్ఏ, వీఆర్వోలుగా పనిచేసిన వారికి అవకాశం కల్పించారని అన్నారు. గ్రామ పరిపాలన అధికారుల,ముఖ్య ఉద్దేశ్యం:గ్రామస్థాయి లో రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరించి, పటిష్టపరచడమే ఈ సమావేశం మరియు గ్రామ పరిపాలన అధికారుల నియామకానికి ముఖ్య ఉద్దేశ్యం, అని ఎల్లారెడ్డి తాసిల్దార్ ప్రేమ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి నాయబ్ తహసిల్దార్, యన్ శ్రీనివాస్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎల్లారెడ్డి నాగిరెడ్డిపేట లింగంపేట మండలాల తాసిల్దార్లు రెవెన్యూ ఇన్స్పెక్టర్లు ఎంపీడీవోలు ఎల్లారెడ్డి ఎంపీడీవో అతినారపు ప్రకాష్, మూడు మండలాల నూతనంగా నియామకమైన గ్రామ పరిపాలన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**సూర్య ఇందూర్**

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిజామాబాదు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు వివిధ కారణాలతో అనారోగ్యంతో బాధపడి చికిత్స చేసుకున్న బాధితులకు సీఎం సహాయ నిధి ద్వారా 110 మం దికి 22,29,500 రూపాల విలువ గల చెక్కులు అందించడం జరిగింద న్నారు.ప్రజల సమస్యలు పరిష్కరిం చడానికి, అత్యవసర ఆరోగ్య అవస రాలకు సీఎం సహాయ నిధి పేద, మధ్యతరగతి ప్రజలకు ఆర్థిక భరోసా లభిస్తుందని అన్నారు.తన నియోజకవర్గంలో ఎవరైనా ఆర్థికంగా ఇబ్బం ది పడుతూ వైద్యం పొందలేని పరిస్థితిలో ఉంటే, వారికి ఈ పథకం ద్వారా ఆదుకోవడం తన బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు.ఇప్పటి వరకు అనేకమందికి సీఎంఆర్ఎఫ్ నిధులు మంజూరు చేయించామని, అర్హులైన ప్రతిఒక్కరికీ సహాయం అందేలా ప్రయత్నిస్తామని ఆయన తెలిపారు సీఎంఆర్ఎఫ్ దరఖాస్తుల విషయంలో ఎటువంటి జాప్యం లేకుండా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి అప్లై చేసుకున్న ప్రతి లబ్దిదారుని దరఖా స్తులను సెక్రటేరియట్ కి పంపించడం జరుగుతుం దని అన్నారు..రాష్ట్ర ప్రభుత్వం బాధితులకు అప్లై చేసుకున్న మొత్తంలో 15%, 20% మాత్రమే చెల్లిస్తుందని లక్షల్లో ఖర్చు ఉంటే 15వేలు, 20వేలు ఇస్తే సామాన్యులకు చికిత్స ఖర్చు ఆర్థిక భారంగా మారుతుందని అన్నారు..బాధితులు అప్లై చేసుకున్న మొత్తంలో 50% ప్రభుత్వం చెల్లించేల చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.కేంద్ర ప్రభుత్వం ఆరోగ్యవంతమైన మహిళలను తీర్చిదిద్దే లక్ష్యంతో స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. పోషన్ మహా ద్వారా గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పోషక పదార్థాలను కేంద్ర ం అందిస్తుందని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన పథకాలకు మంగళం పాడిందని అన్నారు మహిళకు 2500,తులం బంగారం, ఎలక్ట్రికల్ స్కూటీలు ఎక్కడ అని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో బిజెపి కార్పొరే టర్లు,మండల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత మండపాలకు ముందస్తుగా పోలీసుల అనుమతి తప్పనిసరి

**- పీస్ కమిటి సమావేశంలో మాట్లాడిన డి యస్ పి సుంకరి శ్రీనివాసరావు**

**సూర్య ఎల్లారెడ్డి**

దుర్గామాత మండపాలకు ముందస్తుగా పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని డి.ఎస్.పి సుంకరి శ్రీనివాసరావు అన్నారు.గురువారం ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ ఆవరణ లో సర్కిల్ ఇన్స్పెక్టర్ దొరవారి రాజారెడ్డి ఆధ్వర్యంలో దుర్గామాత మండపాల నిర్వాహకులతో పీస్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో డిఎస్పి శ్రీనివాసరావు మాట్లాడుతూ. నాలుగు మండలాల వ్యాప్తంగా మండపాలను ఏర్పాటు చేసే నిర్వాహకులు దుర్గామాత కమిటీల వివరాలను నమోదు చేసి ఒక కాపీ ప్రింట్ తీసి స్థానిక పోలీస్ స్టేషన్ లో అందజేయాలన్నారు.



దరఖాస్తు చేసుకొని వారికి అనుమతులు ఇవ్వబోమన్నారు. అప్లికేషన్లలో సూచించిన నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ,ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, అగ్ని ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యాలయాలకు, ఆసుపత్రులకు, ప్రార్థన మందిరాలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా స్పీకర్ బాక్స్ లను మాత్రమే వినియోగించుకోవాలని పేర్కొన్నారు. డిజె సౌండ్ లను ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటా మని ఈ సందర్భంగా ఆయన అన్నారు దుర్గా మాత ఉత్సవాలను అందరూ శాంతియుతంగా జరుపుకోవాలని పలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో లింగంపేట, నాగిరెడ్డిపేట్, గాంధారి, ఎల్లారెడ్డి సబ్ ఇన్స్పెక్టర్లు, మండలాల నిర్వాహకులు పాల్గొన్నారు

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు డెస్క్ ల పంపిణీ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి ఆధ్వర్యంలో నేడు పాల్వంచ జడ్.పి.హెచ్.ఎస్ పాఠ శాలలో గురువారం రోజున 184 డ్యుయల్ డెస్క్ లు పంపిణీ చేసారు. రోటరీ క్లబ్ సికింద్రాబాద్ సన్ రైజర్స్ వారి సహకారంతో సి ఎస్ ఆర్ ఫండ్స్ కింద ఈ డొనేషన్ కార్యక్రమం నిర్వహించారు. కామారెడ్డి డీఈవో రాజు ముఖ్య అతిథిగా, రోటరీ అసిస్టె ంట్ గవర్నర్ డా.ఎంఏం. జైపాల్ రెడ్డి విశిష్ట అతిథిగా హాజరైనారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు సౌక ర్యాలు కలిగించడం ద్వారా వారికి చదువుకోవడానికి మరింత అవకాశం కలుగుతుందని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. గోవర్ధన్ రెడ్డి విద్యార్థులకు తగు వసతులు కల్పిస్తున్న రోటరీ క్లబ్ కు అభినందనలు తెలియజేశారు.

## ఉపాధ్యాయునికి సన్మానం

**సూర్య- నవీపేట్**

యంచ ప్రభుత్వ పాఠశాలలో ఉపా ధ్యాయునిగా విధులు నిర్వహించి ఎడప ల్లి మండలం ఠానాకలన్ గ్రామానికి బదిలీపై వెళ్లిన ముళ్కీ నర్సయ్య ను గ్రామ స్తులు గురువారం పాఠశాల ఆవరణలో ఘనంగా సన్మానించారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ. పాఠశాల విద్యార్థులను తన పిల్లలుగా భావి ంచి ఎంతో మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి భవిష్యత్తుకు బాటలు వేశారని అన్నారు. మీ సేవలను మా గ్రామస్తులు ఎప్పటికీ గుర్తుంచుకుం టారని, మీరు ఉన్నత స్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా మని అన్నారు. ఈ కార్యక్రమంలో లాలు యాదవ్, సింధే ధర్మాజీ, బ్యాగరి సాయిలు, కారడి విజయ్ కుమార్, ఆర్ సాయిలు, రోశయ్య పాల్గొన్నారు.

## గ్రూపు రాజకీయాలు పక్కన పెట్టండి

**- జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి**

**సూర్య- నవీపేట్**



మండలాన్ని పట్టిపీడిస్తున్న గ్రూపు రాజకీయాలను పక్కనపెట్టి అందరూ కలిసిమెలిసి ఉండి పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి గురువారం అన్నారు. వారి ఆధిపత్యం వల్ల ఎవరికి వారే యమునాతీరే అన్న చందనంగా మండలంలో కాంగ్రెస్ పార్టీ గ్రూపు రాజకీయాలతో సతమతమవుతుంది. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు ఇలాంటి పరిణామాలు అధికార పార్టీకి తలనొప్పిగా మారడంతో వీటికి ఇక్కడితో ముగింపు పలకాలని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి మండల కేంద్రంలో గల రఘుపతి రెడ్డి గార్డెన్ లో మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులతో పాటు ఇతర గ్రామాలకు చెందిన కొందరితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈనెల 3న ముంపు ప్రాంతాల పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యే కార్యక్రమానికి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు దూరంగా ఉన్న విషయమై ఆరా తీయగా ఎమ్మెల్యే వద్ద మాకు సముచిత స్థానం లభించడం లేదని మమ్ములను నమ్మి పార్టీ కొరకు పని చేసిన కార్యకర్తలకు మేము ఏం సమాధానం చెప్పాలని అన్నారు. సుమారు రెండు సంవత్సరాలుగా వారి ఆధిపత్యమే నడుస్తుందని చెప్పుకొచ్చారు. వారి వల్లే మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరుత్సాహ పడుతున్నారని జిల్లా అధ్యక్షుడి దృష్టికి తీసుకెళ్లారు. ఇలాంటి గ్రూపు రాజకీయాలకు పాల్పడితే మండలంలో కుల ప్రతిపాదికన మా వర్గం ఓట్లు ఎక్కువ ఉన్నాయని ఇప్పటికైనా మీ బుద్ధి మార్చుకోకపోతే రానున్న ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాల్సి వస్తుందని వారిని హెచ్చరించారు. జిల్లా అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ. మండలంలో గ్రూపు రాజకీయాలు పక్కన పెట్టి అందరూ కలిసికట్టుగా ముందుకు సాగుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని గెలిపించాలని కోరినారు. ఇలాంటివి ఇకముందు పునరావృతం కాకుండా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

**ఆ అధికారి మాకు వద్దు..**

తాహాసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న అధికారి వల్ల చాలామంది రైతులు ఇబ్బంది పడుతున్నారని, అతని వల్ల అధికార పార్టీకి నష్టం వాటిల్లుతుందని ఏ ఒక్క రోజు సమయపాలన పాటించకుండా మధ్యాహ్నం 12 తర్వాతనే విధులకు హాజరవుతాడని 8 నెలల క్రితం బదిలీపై వెళ్లిన ఆయన అధికార పార్టీ నాయకుల సహకారంతో వెంటనే డిప్యూటేషన్ పై యధా స్థానంలో విధులు నిర్వహిస్తున్నాడు. 2021వ సంవత్సరంలో సీనియర్ అసిస్టెంట్ గా విధుల్లో చేరిన ఆయన బదిలీపై వెళ్లి తిరిగి ఇక్కడికే రావడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ఇక్కడి నుండి పంపించివేయాలని జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి దృష్టికి అధికార పార్టీ నాయకులు తీసుకెళ్లారు.

## పెన్షన్ల పెంపు కోసం రెవిన్యూ ఆఫీస్ ముట్టడి

**- ఈ నెల 20న గ్రామ పంచాయతీల ముట్టడికి పిలుపు**

**- కనక ప్రమోద్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు**

**సూర్య బాల్కొండ/ముప్కాల్**

ఎమ్మార్పీఎస్, విహెచ్పీఎస్, సీహెచ్పీఎస్ ముప్కాల్ మండలాల కమిటి ఆధ్వర్యంలో పెన్షన్ల పెంపు కోసం, కొత్త పెన్షన్ల మంజూరు కోసం ముప్కాల్ తహసీల్దార్ కార్యాలయంను ముట్టడించారు. ఈ సందర్భంగా స్థానిక తహసీల్దార్ ముంతాజొద్దీన్ కు డిమాండ్లతో కూడిన వినతిపత్రంను సమర్పించా రు. అనంతరం వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచార సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో పెన్షన్లను పెంచుతామని ఇచ్చిన హామీని పక్కన పెట్టి వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలు, గీత, నేత కార్మికుల యొక్క గొంతు కోస్తున్నారని అన్నారు. పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో గత 3 నెలలుగా పెన్షన్ల కోసం ప్రజాస్వామికంగా పోరాటం కొనసాగిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందన్నారు. సమస్యలను పరిష్కరించక పోతే ఈ నెల 20న గ్రామ పంచాయతీల ముట్టడికి పిలుపును ఇస్తామ న్నారు. రానున్న రోజులలో పెన్షన్ల పెంపు కోసం, కొత్త పెన్షన్ల మంజూరు కోసం పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.